This question paper contains 4 printed pages]

*Your Roll No.................*

**3682**

**B.A. (Programme)/I** **JS**

TELUGU LANGUAGE (B)—Paper I

*Time : 3 Hours* *Maximum Marks : 75*

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. ఏదైనా **ఒక** దానిని గురించి 150 పదాలలో లఘు ప్రసంగాన్ని వ్రాయండి: 15

   I. విద్యార్థులు-రాజకీయాలు.

   II. వాతావరణ మార్పులు.

   III. సాంకేతిక పరిజ్ఞానం-లాభనష్టాలు.

2. క్రింది అంశాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి: 3×5=15

   మాయ యనగా భ్రమయని కొందరి మతము. కాని సర్వశక్తి సమ్మిళితంబగు ప్రకృతి స్వరూపమే మాయా స్వరూపమని శంకరుని మతము. తత్స్వరూపము దృగ్గోచర మగునని కాదు. అది కేవలము నిరాకారమగు పరబ్రహ్మ స్వరూపమనుటకు దగియున్నది. కాని మాయకును పరబ్రహ్మమునకును హాస్తిమక కాంతర భేదమున్నది. మాయా మోహితమగు మానవ ప్రపంచోద్ధారణంబునకై భక్తియను సాధనముత్పన్నమైనది.

P.T.O.

ఎవరి నుండి యీ వస్తుజాలమంతయు బుట్టినదో, యెవరివలన నీ పుట్టిన దంతయు జీవించుచున్నదో, తుద కెవరి యందివి యన్నియు లీనమగుచున్నవో యదియే పరబ్రహ్మమని తైత్తిరీయో పనిషత్తు బోధించుచున్నది. పరబ్రహ్మము వెలుంగు చుండగా సమస్తమును వెలుంగును. దాని ప్రకాశము వలననే సమస్త వస్తువులును ప్రకాశించును అని కఠోపనిషత్తు తెలుపుచున్నది. పరబ్రహ్మ స్వరూపమనగా సృష్టి స్థితి లయములకు మూలమైనదని తెలియుచున్నది. కావుననే ఆత్మయే పరమాత్మ స్వరూపని కొందరి మతము. భగవంతుడే ప్రపంచము నకాత్మ. మరణము లేనివాడు. పాలకత్వమాతనిదే. ఆతడు సర్వజ్ఞుడు. సర్వవ్యాపి. విశ్వరక్షకుడు. నిరంతర పాలకుడు. ఇదియే భగవన్మహిమను గూర్చియు భగవత్తత్త్వమును గూర్చియు శ్రుతులు దెలియజేయు సందేశము.

I. శంకరుని మతము ఎటువంటిది?

II. పరబ్రహ్మ స్వరూపమనగా ఏమిటి?

III. శ్రుతుల సందేశము ఏమిటి?

IV. భక్తి ఉత్పన్నమవడానికి కారణ మేమిటి?

V. తైత్తిరీయో పనిషత్తు ఏమి బోధిస్తున్నది?

3. క్రింది వాటిలో **ఐదు** వాక్యాలను సవరించి సరైన రూపాలను వ్రాయండి: 1×5=5

I. కర్ణ, దుర్యోధనుకు మంచి మిత్రుడు.

II. ఆంధ్ర మహాభారతాలను నన్నయ, తిక్కన, ఎర్రనలు రచించారు.

III. రాక్షసులు, దేవతలు అమృతం తినడం కోసం పోటీపడ్డారు.

IV. ప్రస్తుత ఢిల్లీ ప్రధాన మంత్రి షీలాదీక్షిత్.

V. నక్షత్రాలలో ఆకాశం ప్రకాశిస్తున్నాయి.

VI. పువ్వులు సువాసననను వెదజల్లుతారు.

VII. ప్రపంచాల జనాభా దాదావు 600 కోట్లు దాటింది.

VIII. ప్రభుత్వ కనీస అవసరాలు తీర్చవలసిన బాధ్యత ప్రజలది.

4. క్రింది పదాలలో **మూడింటికి** పర్యాయ పదాలు, **రెండింటికి** వ్యతిరేక పదాలు వ్రాయండి: 1×5=5

I. పర్యాయ పదాలు: వృక్షము

శ్రీకృష్ణుడు

చంద్రుడు

రాజు

నక్షత్రము

భూమి

II. వ్యతిరేక పదాలు: చెప్పగలఁడు

సన్మార్గుఁడు

విజయం

కష్టం

5. **ఒక** కథానిక రచనా శిల్పాన్ని పరిశీలించండి: 20

I. ఉడ్ రోజ్.

II. దిద్దుబాటు.

6. **ఒక** దానిని సమీక్షించండి: 15

I. 'వలయం' కథలో కనిపించే కుటుంబ సమస్యలు.

II. 'న్యాయం' కథలో స్త్రీ పాత్ర చిత్రణ.

III. 'కొత్త చెప్పులు' కథానిక ద్వారా రచయిత చెప్పదలుచుకున్న విషయాన్ని తెలపండి.